సాక్షి
సత్యమేవ జయతే

Date: 11/01/2018
Page No: 17

# ఐఐఎంవీలో వుమెన్ స్టార్టప్ ప్రోగ్రామ్

**ఏయూక్యాంపస్(విశాఖ తూర్పు):** ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహణలో జాతీయ స్థాయిలో వుమెన్ స్టార్టప్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తున్నట్లు పరిపాలన ఎగ్జిక్యూటివ్ ఎం.ఎస్ సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఐఐఎం బెంగళూరు సహాయంతో ఈ కార్యక్రమం చేపడుతున్నారు. జనవరి 22 నుంచి మార్చి 3వ తేదీ వరకు మూక్స్‌లో 'డూ యువర్ వెంచర్' కార్యక్రమం చేపడతామన్నారు. తొలి దశలో 300 మందిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. వీరి నుంచి ప్రత్యేక విధానాలలో వంద మందిని ఎంపిక చేస్తామన్నారు. పూర్తి సమాచారం wsp2018@iimv.ac.in సంప్రదించాలన్నారు.